సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
గురువారం 13, జూన్ 2024 పేజీలు - 8


# నిత్య కళ్యాణంలో పాల్గొన్న భక్తులు



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంలో బుధవారం సుప్రభాతంతో కైంకర్యాలు మొదలై శయనోత్సవముతో ముగిశాయి. ఉదయం బాల భోగం స్వామి వారి అభిషేకము చేశారు. ఉదయం ఏడు గంటలకు దర్శనాలు ప్రారంభమైనాయి. ఉదయం నారసింహ హెూమం, నిత్య కళ్యాణం ప్రధానాలయంలో నిర్వహించారు. అనంతరం 12 గంటలకు స్వామివారి నివేదన అనగా ఆరగింపు అనంతరం దర్శనాలు ప్రారంభం సాయంత్రం వేళ స్వామి అమ్మవారి జోడు సేవ రాత్రి 7 గంటల 30 నిమిషములకు స్వామివారి అమ్మవారికి సహస్రనామార్చన రాత్రి 8:15 నిమిషములకు దర్శనాలు ప్రారంభం రాత్రి 9 గంటలకు స్వామివారికి ఆరగింపు అనగా నివేదన రాత్రి 9 గంటల 45 నిమిషములకు ద్వారబంధన. బుధవారం వివిధ కైంకర్యాలలో వచ్చిన ఆదాయం 28,32,118.

# పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చదివించాలి

## అడిషనల్ కలెక్టర్ గంగాధర్



బీబీనగర్,మేజర్,న్యూస్ః పిల్లలను తల్లిదండ్రులు ప్రైవేటు పాఠశాలకు పంపకుండా ప్రభుత్వ పాఠశాలలో చదివించాలని అడిషనల్ కలెక్టర్ గంగాధర్ అన్నారు.బుధవారం జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా మండలంలోని జమిలాపేట్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో అడిషనల్ కలెక్టర్ గంగాధర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి సహకరిస్తున్న దాతలను అభినందించారు.ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు అన్ని పోటి పరీక్షలో ప్రతిభను కనబర్చి అన్ని రంగాల్లో రాణిస్తున్నారని అన్నారు.ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యా బోధన ఉంటుందని తెలిపారు.ప్రభుత్వ పాఠశాలో తమ పిల్లలను చదివిస్తే ఆర్థిక భారం తప్పుతుందని తల్లిదండ్రులకు సూచించారు.ఉన్నత చదువులు చదివి పోటీ పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన ఉపాధ్యాయులే ఉంటారని తల్లిదండ్రులను అవగాహన కల్పించాలని అన్నారు.ప్రభుత్వ ఉపాధ్యాయులు ప్రైవేటు పాఠశాలలో కంటే మెరుగైన విద్యను అందించేందుకు నూతన టెక్నాలజీని ఉపయోగించాలని సూచించారు.అనంతరం ప్రభుత్వం అందిస్తున్న ఉచిత పాఠ్యపుస్తకాలు,నోట్ బుక్స్,ఏకరూప దుస్తులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీధర్,ఎంపీడీఓ శ్రీనివాస్ రెడ్డి,ఎంఈఓ నాగవర్ధన్ రెడ్డి,మండల నోడల్ అధికారి సురేష్,మాజీ సర్పంచ్ సుబాష్ రెడ్డి,పాండురంగం,శ్రీకాంత్ యాదవ్,ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటి చైర్మన్ సునీత,ఉపాధ్యాయులు,విద్యార్థుల తల్లిదండ్రులు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ పాఠశాలలో ఫీజుల దోపిడి

**ఫీ జులుంతో బరితెగిస్తున్న ప్రైవేట్ స్కూళ్లు**

**ఏటేటా ఇష్టారాజ్యంగా పెంచుతున్న ఫీజులు**

**విద్యార్థి ఆరంగ్రేటానికి డోనేషన్లు**

**నర్సరీ ఫీజులు చూస్తే గుండె గుబులు**

**షాపులుగా మారినా ప్రైవేట్ పాఠశాలలు**

**బడుల్లోనే యూనిఫాం, షూ, నోట్, పాఠ్యపుస్తకాల విక్రయాలు**

**అధిక ఫీజుల నియంత్రణపై అధికారుల జాడేది...?**



నల్గొండ జిల్లా బ్యూరో

ప్రైవేట్, కార్పోరేట్ స్కూళ్ళలో ఫీజుల దోపిడి ఏటేటా మోత మోగిస్తున్నారు. విద్యార్థుల తల్లిదండ్రులకు పెనుభారంగా మారింది. విద్యాశాఖ అధికారులు కానీ, ప్రభుత్వం గానీ ఆ స్కూళ్లపై చర్యలు తీసుకోకపోవడం విడ్డూరంగా ఉంది. విద్యార్థి బడిలోకి ఆరంగ్రేటం చేయాలంటే డోనేషన్ల భయానికి తల్లిదండ్రుల గుండెల్లో గుబులు మొదలవుతుంది. తరగతులు పెరిగే కొద్దీ ఫీజుల పెరుగుదలతో కార్పోరేట్ విద్యా మిథ్యాగానే మిగిలిపోనుంది. పిల్లలను ఉన్నత చదువులు చదివించాలని కలలుకనే తల్లిదండ్రులకు ఫీజులు పెరగడంతో ఆందోళన చెందుతున్నారు. నల్గొండ జిల్లాలో సుమారు 450 పైచిలుకు ప్రభుత్వ అనుమతి పొందని ప్రైవేట్ పాఠశాలలు, ఎయిడెడ్, అన్‌ఎయిడెడ్ పాఠశాలలు ఉన్నట్లు సమాచారం. ప్రైవేట్ స్కూళ్లలో ఫీజులు పెంచడంతో పాటు ఆ యాజమాన్యం యూనిఫాం, షూ, బెల్టు, పాఠ్య, నోటు పుస్తకాలను ఆ స్కూళ్లలోనే విక్రయిస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను నిలువుదోపిడి చేస్తున్నారు. ఇవే కాకుండా మధ్యమధ్యలో ఈవెంట్లు, వేడుకల కోసం చిన్నారులకు ప్రత్యేక దుస్తులకు, కాస్టూమ్స్‌కు మరింత మొత్తం ఖర్చు చెల్లించవలసి ఉం టుంది. ఇంత జరుగుతున్నా విద్యాశాఖ అధికారులు చూసిచూడనట్లుగానే వ్యవహరిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. విద్యా సంవత్సరం 2024-25 ప్రారంభానికి ముందే జిల్లాలో ప్రైవేట్ పాఠశాలలు విద్యా వ్యాపారానికి తెరతీశాయి. జి.ఓ.ఎం.ఎస్. 1కి విరుద్ధంగా పాఠశాలలో అమ్మకాల దుకాణాలు తెరిచారు. జిల్లాలో 400 పైచిలుకు ప్రైవేట్ పాఠశాలలు ఉండగా ఈ దందా జోరుగా సాగుతుంది. ప్రైవేట్ పాఠశాలలో అన్ని సౌకర్యాలు కల్పించాల్సి ఉన్నా యాజమాన్యాలు ధనార్జనే ధ్యేయంగా విద్యతో పాటు వ్యాపారం చేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. పలు పాఠశాలల్లో విద్యార్థులకు ఆటస్థలం లేకపొవడం, మరుగుదొడ్లు, తాగునీటి వసతులు కల్పించనప్పటికీ ఆ పాఠశాల యాజామాన్యాలు మాత్రం ఫీజులు ఇష్టారాజ్యంగా వసూలు చేస్తున్న వారిని నివారించవలసిన విద్యాశాఖ అధికారులు పట్టించుకోకపోవడంతో ప్రైవేట్ పాఠశాలలో ఫీజుల దోపిడి పెద్ద ఎత్తున పెరిగింది. విద్యాశాఖ అధికారి ఇప్పటికైన ప్రైవేట్ పాఠశాలల ఫీజుల దోపిడిపై చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# బడి ఈడున్న ప్రతి పిల్లవాడు బడిలో ఉండాలి

**నల్గొండ జిల్లాలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా 1800 పాఠశాలల్లో పనులు**

**విద్యార్థులకు రెండు లక్షల దుస్తులు పంపిణీ**

**విద్యార్థులకు దుస్తులు, పుస్తకాలను పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన**





నల్గొండ జిల్లా బ్యూరో

రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభించిన ప్రొఫేసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా బుధవారం పాఠశాలల పున ప్రారంభం సందర్భంగా జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన నల్గొండ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు యూనిఫామ్స్ పుస్తకాలను పంపిణీ చేశారు. బడి ఈడు ఉన్న ప్రతి పిల్లవాడు, అమ్మాయి బడిలో ఉండాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని, రాష్ట్ర ప్రభుత్వం జయశంకర్ బడిబాట పేరున పిల్లల అందరిని ప్రభుత్వ పాఠశాలలో నమోదు చేయించుకోవడమే కాకుండా వారికి అన్ని రకాల సౌకర్యాలను కల్పించడం జరుగుతున్నదని జిల్లా కలెక్టర్ తెలిపారు. నల్గొండ జిల్లాలో స్వయం సహాయక బృందాల ద్వారా సుమారు 2 లక్షల దుస్తులను కుట్టించి విద్యార్థులకు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. విద్యార్థులు మరుగుదొడ్లను శుభ్రంగా ఉంచుకోవాలని, ఉపాధ్యాయులు సైతం విద్యార్థులతో టాయిలెట్లును శుభ్రంగా ఉంచుకునే విషయంపై అవగాహన

మిగతా 2లో

# బెస్ట్ అవేలబుల్ స్కీంలో గిరిజన విద్యార్థుల ఎంపిక

నల్గొండ జిల్లా బ్యూరో

బెస్ట్ అవేలబుల్ స్కీంలో గిరిజన విద్యార్థులకు బుధవారం నాడు ఉదయాదిత్య భవన్‌లో లక్కీ డ్రా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 114 మంది విద్యార్థులను ఎంపిక చేసినట్లు జిల్లా రెవిన్యూ అధికారి డి.రాజ్యలక్ష్మి తెలిపారు. 2024-25 విద్యాసంవత్సరానికి గాను 3,5,8 వ తరగతిలో గిరిజన విద్యార్థుల ప్రవేశం కోసం ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పై మూడు తరగతులలో బెస్ట్ అవేలబుల్ పాఠశాలల్లో విద్యార్థుల ప్రవేశం కోసం లక్కీ డ్రా నిర్వహించి 114 మంది విద్యార్థులకు ప్రవేశం కల్పించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి డి. రాజ్యలక్ష్మి తో పాటు జిల్లా ఇంచార్జ్ గిరిజన సంక్షేమ అధికారి, హౌసింగ్ పిడి రాజ్ కుమార్, జిల్లా విద్యాశాఖ కార్యాలయం నుండి సెక్టోరల్ ఆఫీసర్ లక్ష్మారెడ్డి, ఏసీఎంఓ డి వెంకటేశ్వర నాయక్, గిరిజన సంక్షేమ కార్యాలయంలో ఏవో ఎండి జాఫర్, విద్యార్థుల తల్లిదండ్రులు, గిరిజన సంఘాల ప్రతినిధులు హాజరయ్యారు.



# ఎన్నికల హామీలను నెరవేర్చాలి

## సామాజిక ఉద్యమకారుడు సయ్యద్ బషీరుద్దీన్



కోదాడ రూరల్, మేజర్ న్యూస్ : ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని సామాజిక ఉద్యమకారుడు సయ్యద్ బషీరుద్దీన్ కాంగ్రెస్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఉచిత బస్సు పథకం మినహా గ్యాస్ సబ్సిడీ, ఉచిత కరెంట్, పింఛన్లు, ఇళ్ళ స్థలాలు, గృహ నిర్మాణ హామీలు నత్తనడకన సాగుతున్నాయన్నారు. కొంత మందికి జీరో కరెంట్ బిల్ రావడం లేదన్నారు. మరికొంతమందికి గ్యాస్ సబ్సిడీ డబ్బులు బ్యాంక్ ఖాతాలో జమ కావడం లేదన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను చిత్తశుద్ధితో అమలుచేయాలని కోరారు.

# ఆర్‌డబ్ల్యూఎస్ రివ్యూ మీటింగ్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే బాలునాయక్



దేవరకొండ, మేజర్‌న్యూస్ ః నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో అన్ని గ్రామాలలో ఉన్న నీటి సమస్యలు గురించి ఆర్‌డబ్లూఎస్ అధికారులతో బుధవారం ఎమ్మెల్యే బాలు నాయక్ ఆర్‌డబ్ల్యూఎస్ గెస్ట్‌హౌస్‌లో రివ్యూ మీటింగ్ నిర్వహించారు. నీటి సమస్యలు తలెత్తకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అలంపల్లి నర్సింహ, ఎంపీపీలు నల్లగాస్ మార్కెట్ జాను యాదవ్, బిక్కు నాయక్, పిఏసిఎస్ చైర్మన్ శ్రీశైలం యాదవ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కమల్ల వెంకటయ్య, వివిధ శాఖల ఎస్‌సి, ఈఈ, డిఈ, ఎఈ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడులలో అంకిత భావంతో పని చేసే ఉపాధ్యాయులు ఉన్నారు

## – పంగరెక్క స్వామి




భువనగిరిటౌన్ మేజర్‌న్యూస్ః ప్రభుత్వ బడులలో అంకిత భావంతో పని చేసే ప్రభుత్వ టీచర్లు ఉన్నారని,విద్యార్థుల భవిష్యత్‌ను తీర్చే అనుబవజ్ఞులైన వారు కలరని మున్సిపాల్ కౌన్సిలర్ పంగరెక్క స్వామి అన్నారు.జిల్లా కలెక్టర్ హనుమంత్ ఆదేశాల మేరకు మన ఊరు మన బడి కార్యక్రమములో భాగంగా భువనగిరి పట్టణంలోని గాంధీ నగర్ కాలనీలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల ఆద్వర్యంలో నూతన విద్య సంవత్సరం సందర్బంగా కాలనీలోని విద్యార్దులు ప్రభుత్వ బడిలో చేరాలని,రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను విద్యార్దులు అందుకోవాలని,ప్రతి ప్రభుత్వ బడిలో కూడ ఇంగ్లీస్ మీడియంను కూడ నడపబడుచున్నదని విద్యార్దుల తల్లిదండ్రులకు ఉపాధ్యాయులు అవగాహన కల్పించారు.విద్యార్దులకు కావలసిన అన్ని ప్రభుత్వమే ఉచితంగా అందిస్తున్నదని తెల్పారు.ఈ కార్యక్రమములో వార్డు కౌన్సిలర్లు వడిచర్ల లక్ష్మి కృష్ణ యాదవ్,పంగరెక్క స్వామి,బీచ్ మహల్ కాంప్లెక్స్ ఎచ్ఎం భాస్కర్,మాజీ ఎంఈఓ రఘు వర్దన్,సిఆర్‌పిఎఫ్ అధ్యక్షులు వినోద్,జిటిఏ సంఘం అధ్యక్షులు పాశం కృష్ణ మూర్తి,ఉపాధ్యాయులు,విద్యార్దుల తల్లిదండ్రులు,విద్యార్దులు పాల్గోన్నారు.

### ఒకవైపు అనుమతులు లేవంటూ

# నోటీసులు, మరోవైపు అడ్మిషన్ రోజే సగం ఫీజు





చింతలపాలెం, మేజర్‌న్యూస్ ః చింతలపాలెం మండల పరిధిలో గల సీతా మెమోరియల్ స్కూల్ సెకండ్ బిల్డింగ్‌కి అనుమతులు లేవంటూ నోటీసులు వస్తుంటే మరోవైపు ఇవేమీ మాకు పట్టవంటూ స్కూల్ యాజమాన్యం దర్జాగా స్కూల్ ప్రారంభం చేయడంతో పాటుగా మొదటి రోజు సగం ఫీజు కట్టాల్సిందే అని పిల్లల తల్లిదండ్రులకు తేల్చి చెప్పడంతో అప్పులు చేయవలసి వస్తుందని పిల్లల తల్లిదండ్రులు బాధపడుతున్నారు. అసలు చింతలపాలెం మండలం మొత్తం వ్యవసాయ కుటుంబాలే ప్రతి ఒక రైతు విత్తనాలు కొనడం కోసం ఈ టైంలో అప్పులు చేస్తుంటారు. దీనితో పాటు తమ పిల్లల భవిష్యత్తు కోసం మరింత అప్పులు చేయాల్సి వస్తుందని చింతలపాలెం గ్రామపంచాయతీ పరిధిలో ఫ్యాక్టరీ ఉన్న తక్కువ ఫీజుకే విద్యను అందించాల్సింది పోయి ప్రతి సంవత్సరం ఫీజు పెంచుకుంటూ పోతూ స్కూల్ మొదటి రోజే సగం స్కూల్ ఫీజు కట్టడంతో మా పిల్లల భవిష్యత్తు కోసం మరిన్ని అప్పులు చేస్తున్నారని ఇల్లా తల్లిదండ్రులు పెద్ద ఎత్తున బాధపడుతున్న సంఘటన ఇక్కడ కనపడుతుంది. ఇక్కడ స్కూల్ యాజమాన్యం అయితే గ్రామపంచాయతీ కట్టవలసిన టాక్స్ కట్టకుండా యదేచ్ఛగా నిర్వహించుకోవచ్చు కానీ ఫీజులు విషయంలో మాత్రం మొదటిరోజే చెల్లించాలి ఇది ఎక్కడి న్యాయమని దీనిపై చర్యలనేవి లేవా అని చింతలపాలెం గ్రామస్తులు మాట్లాడుకుంటున్నారు.

# ప్రైవేట్ పాఠశాలల కన్న ప్రభుత్వ బడులలోనే మేరుగైన విద్య

## – చైర్మన్ పోతంశెట్టి

భువనగిరి మేజర్‌న్యూస్ః ప్రైవేట్ బడులలో కన్న ప్రభుత్వ బడులలోనే అత్యుత్తమ విద్యను ప్రభుత్వ టీచర్లు అందిస్తున్నారని భువనగిరి మున్సిపాల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం,జిల్లా కలెక్టర్ హనుమంత్ ఆదేశాల మేరకు ప్రో॥ జయశంకర్ బడిబాల కార్యక్రమములో భాగంగా భువనగిరి పట్టణంలోని భాగాయత్ ఉన్నత పాఠశాలలో ప్రభుత్వం అదించిన ఉచిత పాఠ్యపుస్తకాలను, ఏకరూప దుస్తులను భువనగిరి మున్సిపాల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు మరియు వైస్ చైర్మన్ మాయ ధశరథ చేతుల మీదగా విద్యార్దులకు అందించారు.ఈ సందర్బంగా చైర్మన్ మాటలాడుతు ప్రభుత్వ బడులలో రాష్ట్ర ప్రభుత్వం అన్ని మౌళిక వసతులను అందిస్తున్నదని,టీచర్లు అనుభవజ్ఞులైన వారు మాత్రమే ఉంటారని తెల్పారు.అందుకు ప్రభుత్వ బడులలోనే మేరుగైన విద్య అందుతుందని తెల్పారు.అందుకు విద్యార్ది తల్లిదండ్రులకు ప్రభుత్వ బడులపై పూర్తి అవగాహన కల్పించాలని కోరారు.భువనగిరి పట్టణంలోని అన్ని ప్రభుత్వ బడులలో చదువుతున్న విద్యార్దులకు ఉచితంగా షూ మరియు టై అండ్ బెల్ట్‌లను అందించేందు దాతల సహాయం తీసుకుని త్వరలోనే అందిస్తామని హామీ ఇచ్చారు.అనంతరం వైస్ చైర్మన్ తమ హయంలో ప్రభుత్వ బడులలో చదువుతున్న విద్యార్దులకు పూర్తి సహాయ సహకారాలను అందిస్తామని తెల్పారు.ఈ కార్యక్రమములో పాఠశాల ఎచ్ఎం సిహెచ్ సత్యనారాయణ రెడ్డి,ఉపాధ్యాయులు తదితరులు పాల్గోన్నారు.



# బడి ఈడున్న ప్రతి పిల్లవాడు బడిలో ఉండాలి

(మొదటిపేజీ తరువాయి)

కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మున్సిపల్ చైర్మన్, వైస్‌చైర్మన్ పాఠశాల ఉపాధ్యాయులు పాఠశాల ఆవరణంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి లక్ష్మయ్య, మున్సిపల్ వైస్‌చైర్మన్ అబ్బగోని రమేష్, జిల్లా విద్యాశాఖ అధికారి భిక్షపతి, ఎంఈఓ అరుంధతి, కౌన్సిలర్ రైస్మా వసూం, ప్రధానోపాధ్యాయులు పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులకు మార్గదర్శకంగా నిలవాలి

## కిట్స్ కళాశాల చైర్మన్ నీలా సత్యనారాయణ

## ఘనంగా వీడ్కోలు వేడుకలు



కోదాడ, మేజర్‌న్యూస్ : సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులకు మార్గదర్శకంగా నిలవాలని కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ నీలా సత్యనారాయణ కోరారు. బుధవారం కళాశాల ఆవరణలో నిర్వహించిన విద్యార్థినుల వీడ్కోలు వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. తల్లిదండ్రులకు, కళాశాలకు మంచి పేరు తీసుక రావాలని కోరారు. అకడమిక్ అడ్వైజర్ పోతుగంటి నాగేశ్వరరావు, ప్రిన్సిపాల్ గాంధీ, అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ సీహెచ్ నాగార్జునరావు, ఏఓ కృష్ణారావు, హెచ్‌ఓడీలు ఎజాజ్, అధ్యాపకులు శివాజీ, రామకృష్ణ, నాగన్న, ప్రత్యూష, శివప్రసాద్ పాల్గొన్నారు.

# బలరాంకు శుభాకాంక్షలు తెలుపుతున్న విప్ అయిలయ్య

## కష్టపడే కార్యకర్తకు తొలి ప్రాధాన్యత ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం క్రమశిక్షణతో కష్టపడే కార్యకర్తలకు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తొలి ప్రాధాన్యత కల్పిస్తా మని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అన్నారు. బుధవారం యాదగి రిగుట్ట పట్టణంలో కాంగ్రెస్ యువనేత కంచర్ల బలరాం జన్మదిన వేడుకలను స్థానిక బీర్ల నిలయంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా విప్ అయిలయ్య సమక్షంలో బలరాం కేక్ కట్ చేసి ఆశీస్సులు పొందారు. ముందుగా యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారిని దర్శించుకున్న బలరాం యాదాద్రి ఆలయ మాజీ ధర్మకర్త పెలిమెల్లి శ్రీధర్ గౌడ్, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# విద్యుత్ షాక్‌తో రెండు గేదెలు మృతి



బీబీనగర్, మేజర్‌న్యూస్ ః మండలంలోని లక్ష్మీదేవిగూడెం గ్రామానికి చెందిన జిల్కపల్లి మహేష్‌కు చెందిన రెండు గేదెలు విద్యుత్ ఘాతంతో మృతి చెందిన సంఘటన బుధవారం చోటు చేసుకుంది. రైతులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం సాయంత్రం వచ్చిన అకాల గాలివానతో పంట పొలంలో ఉన్న విద్యుత్ వైర్లు తెగి కిందపడటంతో బుధవారం ఉదయం జిల్కపల్లి మహేష్‌కు చెందిన రెండు గేదెలు రోజువారీగా బావి వద్ద ఉన్న పొలంలోని మేతకు వెళ్ళాయి. మేత మేసుకుంటూ వెళుతున్న క్రమంలో ప్రమాదవశాత్తు కింద పడి ఉన్న విద్యుత్ వైర్లను తాకడంతో విద్యుత్ ఘాతానికి గురై రెండు గేదెలు అక్కడిక క్కడే మృతి చెందాయి. మృతి చెందిన గేదెల విలువ దాదాపు లక్ష 20 వేల రూపాయలు ఉంటాయని రైతు జిల్కపల్లి మహేష్ ఆవేధన వ్యక్తం చేశారు. పాడి సంపదే ఆధారంగా చేసుకుని జీవనం కొనసాగిస్తున్న తమను ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకున్నాడు.

# కుక్కల దాడిలో మృతి చెందిన గొర్రెలు



రాజాపేట, మేజర్‌న్యూస్ ః మండల పరిదిలోని బేగంపేట గ్రామాన్నికి చెందిన ముగ్గురు రైతులకు చెందిన 13 గొర్రెలను కుక్కలు చంపినట్టు రైతులు తెల్పారు. ఈ సందర్బంగా రైతులు చిమ్మి రాజు, గేనే కనకయ్య, గోనే యాదగిరి మాటలాడుతు సుమారుగా రూ॥2లక్షల విలువైన తమ గొర్రెలు చనిపోయాయని, తమకు ప్రభుత్వం నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

# కార్పొరేట్ స్థాయిలో సెంటు మైకేల్ పాఠశాల

### ప్రిన్సిపాల్ అండ్ కరస్పాండెంట్ శేఖర్ గౌడ్






చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలం గోడకొండ్ల గ్రామపంచాయతీ పరిధిలోని బైపాస్ రోడ్‌లో సెయింట్ మైకేల్ స్కూల్ గత కొన్ని సంవత్సరములుగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ అండ్ ప్రిన్సిపాల్ .శేఖర్ గౌడ్ మాట్లాడుతూ అది తక్కువ ఫీజుతో, గ్రామీణ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నట్టు, అదే విధంగా విద్యార్థులకు చక్కటి వాతావరణంలో ఆటలు ఆడుకోవడానికి కూడా స్థలం ఏర్పాట్లు ఉన్నదని వారు తెలిపారు. పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థులు, తల్లిదండ్రులు సహకరించాలని వారి కోరారు. విద్యార్థులకు ప్రయాణికానికి వ్యాన్ సౌకర్యం కల్పించినట్టు వారు తెలిపారు ఈరోజు బుధవారం నుంచి అడ్మిషన్లు ప్రారంభమైనట్టు శేఖర్ గౌడ్ తెలిపారు.

అన్ని వసతులతో జిల్లాలోనే

# మునుగోడు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆదర్శవంతం

- అంగ రంగ వైభవంగా ప్రారంభమైన మునుగోడు మండల పరిషత్ ప్రైమరీ స్కూల్
- ఇప్పటికే జిల్లాలోనే మోడల్ ప్రైమరీ స్కూల్‌గా గుర్తింపు
- 300 మంది విద్యార్థులను చేర్పించే లక్ష్యంతో ప్రతిజ్ఞ
- ప్రతి విద్యార్థి ఇంగ్లీష్ లోనే మాట్లాడే విధంగా తీర్మానం
- సూర్య ప్రతినిధితో చిట్ చాట్






మునుగోడు, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బుదవారం ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు ప్రారంభం అయిన సందర్భంగా మునుగోడులోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను మామిడి తోరణాలు, కొబ్బరి ఆకులచే స్కూల్ ఆవరణంను సర్వాంగ సుందరంగా తయారు చేసి జిల్లాలోనే ఆదర్శవంతంగా నిలిచిన సందర్భంగా ప్రధానోపాధ్యాయులు సుంకరి బిక్షం గౌడ్‌తో సూర్య ప్రతినిధి చిట్ చాట్ నిర్వహించారు. ఈ చిట్ చాట్‌లో సుంకరి బిక్షం గౌడ్ మాట్లాడుతూ పాఠశాల ప్రారంభం అయిన సందర్భంగా విద్యార్థుల తల్లి తండ్రులను మరియు సమబావన సంఘం సభ్యురాలను,ప్రజా ప్రతినిధులను పాఠశాలకు ఆహ్వానించి వారిచే ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశామన్నారు. ఈ సమావేశంలో పలు తీర్మానాలు చేయగా వాటిని ఏకగ్రీవంగా ఆమోదించరన్నారు. గ్రామంలోని బడి ఈడు ఉన్న ప్రతి విద్యార్థినీ విద్యార్థులను ప్రైవేటు పాఠశాలలకు,మరియు పట్టణ పాఠశాలలకు వెళ్ళే అందరినీ ఈ పాఠశాలలోనే చేర్పించాలని ప్రజా ప్రతినిధులను, సమ భావన సంఘం సభ్యులను కోరామని చెప్పారు. అందుకు ఆ బాధ్యత మాదే అని 260 మంది సమబావన సంఘాల అధ్యక్షురాలు హామీ ఇస్తూ వారందరిచే ప్రతిజ్ఞ చేయించమన్నారు. ఇక నుండి పాఠశాల ఆవరణలో గాని తరగతి గది లోపల గాని ప్రతి విద్యార్థిచే ఇంగ్లీష్‌లోనే మాట్లాడే విధంగా తీర్మానం చేశామని పేర్కొన్నారు. సొంత ఖర్చులతో లేదా దాతల సహకారంతో నాణ్యత గల కంప్యూటర్లును కొలుగోలు చేసి, కంప్యూటర్ టీచర్‌ను నియమించి ఈ విద్యా సంవత్సరం 4వ తరగతి నుండే కంప్యూటర్ విద్యను ప్రవేశ పెడతామని తెలిపారు. దివీస్ కంపెనీచే ఇప్పటికే మంజూరీ అయిన 200 లీటర్లు ఫురిఫైడ్ వాటర్ ఫిల్టర్‌ను ఈ వారం రోజుల్లో ప్రారంభం చేసి ప్రతి రోజూ విద్యార్దులకు ప్యూరిఫైడ్ వాటర్‌ను అందించాలని నిర్ణయం తీసుకున్నమన్నారు. ఇప్పటికే అన్ని వసతులతో మోడల్ స్కూల్‌గా వెలుగొందుతూ గత 3 సంవత్సరాల నుండి గురుకులాలకు, నవోదయాలకు, రెసిడెన్షియోల్ పాఠశాలకు పంపే కర్మాగారం లాగా ఈ పాఠశాలకు గుర్తింపు లభించడం చాలా సంతోషకరమని అన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉన్నతమైన విద్యను అందించాలని ఏకైక లక్ష్యం అన్నారు. అనంతరం తల్లితండ్రుల సమక్షంలో ఉచిత పుస్తకములు, ఉచిత దుస్తుల పంపిణీ చేసినారు. సుమారు 300 మంది విద్యార్థులు చేరే విధంగా ఉపాధ్యాయులు, సమబావణ సంఘాల నాయకు రాండ్లు, ప్రజాప్రతినిధులు రేపటి నుండి రోజు రెండు గంటలు గ్రామం లో కరపత్రాలు పంచుతూ ప్రచారం చేయాలి అని తీర్మానం చేయడం జరిగింది అన్నారు. ఈ సమావేశం లో పాఠశాల ఛైర్మెన్ శాహేది,మాజీ చైర్మన్ లింగస్వామి, పాఠశాల బృందం జయశ్రీ, నూర్జహాన్, అపర్ణ, నవ్య, సరిత, విఓఏలు సౌందర్య, సుజాత, శ్రీనివాస్, సుమారు 50 మంది సంఘ బంధం సభ్యురాలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సహకారంతో ఎల్‌ఓసి చెక్కు అందజేత



మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని గంగొరిగూడెం గ్రామానికి చెందిన గోపాగోని వెంకన్న కుమారుడు శివసాయి గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. విషయం తెలుసుకున్న గ్రామ కాంగ్రెస్ నాయకులు కుటుంబ సభ్యులతో కలిసి మునుగోడు ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని సంప్రదించారు. వెంటనే స్పందించిన ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మెరుగైన వైద్య చికిత్స పొందుటకు శివసాయికి రూ. 80,000 ఎల్‌ఓసి మంజూరు చేయించారు. ఇట్టి ఎల్‌ఓసినీ బుదవారం గోపగోని శివసాయి కుటుంబ సభ్యులకు గ్రామ కాంగ్రెస్ నాయకులు అందజేసినారు. ఈ సందర్భంగా గోపగోని వెంకన్న ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి గ్రామ కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గోపాగొని పాపయ్య, గోపగోని మహేష్, గోపగొని బాలరాజు, శవగోని మహేష్, స్వామి, కిరణ్, ఈర్ల కోటిలింగం, సైధులు పాల్గొన్నారు.

# ఫోటోగ్రాఫర్ పై దాడి చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలి



మునుగోడు, మేజర్‌న్యూస్ : యాదాద్రి జిల్లా నారాయణపురం మండల కేంద్రానికి చెందిన ఫోటోగ్రాఫర్ పులిమోని లింగస్వామి పై మంగళవారం కొంత మంది ముక్కుమ్మడి దాడి చేసినారు. దాడి చేసిన నిందితులను వెంటనే శిక్షించాలని కోరుతూ బుదవారం మునుగోడు మండల కేంద్రంలోనీ అంబేద్కర్ చౌరస్తా వద్ద మునుగోడు మండలం ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా ఫోటోగ్రాఫర్స్ మండల అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ ఫోటోగ్రఫీ వృత్తిలో ఉన్న మమ్మల్ని సెల్ ఫోన్‌లో చిత్రీకరించలేదని మాపై దాడి చేయడం సరైంది కాదని మండిపడ్డారు. సెల్ ఫోన్ లో చిత్రీకరించడం మా పని కాదని తెలిపారు. ప్రభుత్వం వెంటనే నిందితులను శిక్షించి ఫోటోగ్రాఫర్ లింగస్వామికి న్యాయం చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఫోటోగ్రాఫర్ మండల అధ్యక్షుడు మాధగోని సైదులు, ప్రధాన కార్యదర్శి కాటం వెంకన్న, గౌరవ అధ్యక్షులు పొట్ల పల్లి యాదయ్య, జాజుల లింగస్వామి, ఉపాధ్యక్షుడు నిమ్మల నాగర్జున, కోశాధికారి నూకల లింగస్వామి, రావిరాల కుమారస్వామి, కోణం మురళి, విజయ్, శ్రీశైలం, రావుల శ్రీను, వసంతు, మల్లికార్జును, రమేష్ నరేష్ స్వామి, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

మునుగోడు, మేజర్‌న్యూస్ : మునుగోడు మండల పరిధిలోనీ 33/11 కెవి గుడాపూర్ సబ్ స్టేషన్ నందు అత్యవసర మరమ్మతులు, మెయింటనెన్స్ పనులు చేయుట వలన గురువారం ఉదయం 7 గంటలు నుండి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయడం జరిగింది. కావున గూడపూర్ సబ్ స్టేషన్ పరిధిలో వున్న విద్యుత్ వినియోగదారులు అందరు గమనించి సహకరించగలరనీ మండల విద్యుత్తు అధికారి సురేష్ ఒక ప్రకటనలో తెలిపారు.

సూర్య



# విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్ పంపిణీ



బీబీనగర్, మేజర్‌న్యూస్ : మండలంలోని కొండమడుగు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేస్తున్న పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, స్కూల్ డ్రెస్‌లు విద్యార్థులకు బుధవారం వైస్ ఎంపీపీ వాకిటి గణేష్ రెడ్డి చేతుల మీదగా పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా వైస్ ఎంపీపీ వాకిటి గణేష్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత చదువులు చదవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఉమా దేవి,సునీత,పంచాయతీ కార్యదర్శి అలివేలు మంగ, ఉపాధ్యాయులు రమేష్,మల్లయ్య,విద్యకమిటి చైర్మన్ ఎరుకలి నవ్య పాల్గొన్నారు.

# అత్యుత్తమ ప్రమాణాలతో భువనగిరి పట్టణంలో "యూరో కిడ్జ్"

## – జలంధర్ రెడ్డి






భువనగిరి మేజర్‌న్యూస్ఃభువనగిరి పట్టణంలో ఉత్తమ విద్యను అందిస్తున్న ఎకైక ప్రైవేట్ పాఠశాల "విజ్ఞాన్ గ్రూప్"అధినేత డాక్టర్ జలంధర్‌రెడ్డి.వీరి సారథ్యంలో గత కొన్ని సంవత్సరాలుగా విద్యార్దులకు అనుబవజ్ఞులైన ఉపాధ్యాయులచే భోధించి,ఉత్తమ పౌరులుగా తీర్చుదిద్దుతున్న విజ్ఞాన్ స్కూల్స్ గ్రూప్. ఈ విద్య సంవత్సరం నుంచి య్యూరో కిడ్జ్ ను స్థాపించి,చిన్నారుల భవిష్యత్‌కు బంగారు బీజాలు వేయుటకు,రానున్న రోజులలో ప్రపంచ విద్యతో పోటి పడే విధంగా ఇక్కడ నుంచే చిన్నారులకు తర్ఫీద్ ఇవ్వడం లక్ష్యంతో ఈ య్యూరో కిడ్జ్‌ను ప్రారంబించినారని తెల్పారు. నూతన భవనంలో అన్ని అంగులతో, చూడ ముచ్చట గొల్పే తరగతి గదులను తీర్చిదిద్దినారు. అన్ని తరగతి గదులను అత్యుత్తమ ప్రమాణాలతో ,చిన్నారుల మనస్సులను దోచే విధంగా రంగు రంగుల బోమ్మలతో తరగతి గదులను ఏర్పాటు చేసినారు. విద్యకు బీజం పడాలంటే"య్యూరో కిడ్జ్"లో చిన్నారులను చేర్పించాలని తెల్పారు.

# రాజాపేటలో బడిబాట ర్యాలీ

రాజాపేట మేజర్‌న్యూస్ఃప్రో॥జయశంకర్ బడిబాట కార్యక్రమములో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల కేంద్రంలో బడిబాట ర్యాలీని నిర్వహించారు. బడి పిల్లలు అందరు ప్రభుత్వ బడులలో చేరి నాణ్యమైన విద్యను అందుకోవాలని,రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఉచిత పాఠ్యపుస్తకాలను,మధ్యాహ్న భోజనం మరిము ఇతర పథకాలను అందుకోవాలని,కోరారు. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే విద్య భోధన ప్రభుత్వ బడులలో ఉంటుందని కాంప్లెక్స్ ఎచ్‌ఎం బూరుగు మహేందర్‌రెడ్డి తెల్పారు. ఈ ర్యాలీలో పుర వీధుల గుండ ర్యాలీని నిర్వహించారు. పిడి గవ్వల రాములు, ఇతర ఉపాధ్యాయులు పాల్గోన్నారు.




# విద్యార్దులు లక్ష్యాలను స్వయం కృషితో సాధించాలి

## – కలెక్టర్ హనుమంత్ కే.జండగే




భువనగిరి మేజర్‌న్యూస్ఃవిద్యార్దులు తమ లక్ష్యాలను స్వయం కృషి తో సాధించాలని జిల్లా కలెక్టర్ హనుమంత్ కే జండగే సూచించారు. ఈ సందర్భంగా బుధవారం ఇండియన్ రెడ్ క్రాస్ ఆద్వర్యంలో కలేక్టరేట్ సమావేశ మందిరంలో పదికి పది సాధించిన 10వ తరగతి విద్యార్దులకు జిల్లా కలెక్టర్ చేతుల మీదగా మోమెంటోలను అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్దులు మరియు వారి తల్లిదండ్రులతో మాటలాడుతు ఈ కార్యక్రమము విద్యార్దిని విద్యార్దులు స్పూర్తిగా తీసుకుని పదికి పది సాధించిన ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠాశాలల విద్యార్దులకు ముందుగా శుభాకాంక్షలు తెల్పారు. ఇక్కడ సాధించినట్టుగానే కశాలలకు పోయిన తరువాత కూడ అక్కడ కూడ ఉత్తమ మార్కులను సాధించాలని,సెల్‌ఫోన్‌లను దూరంగా ఉంచి,మీకు చదువు,ఆటపాటలలో నైపుణ్యం సాధించాలని తెల్పారు. మీకు నచ్చిన రంగాలలో అబివృద్ది సాధించాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బడిబాట ద్వార అనేక అత్యధిక ప్రాధాన్యతను ఇస్తుందని తెల్పారు. ప్రభుత్వ బడులలో ఉచిత పుస్తకాలు, మధ్యాహ్న బోజనం,కల్పిస్తుందని, ప్రభుత్వ బడులలో విద్యార్దులు పదికి పది సాధించేందుకు ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారని తెల్పారు. అనంతరం స్దానిక సంస్దల అదనపు కలెక్టర్ మాటలాడుతు ఇండియన్ రెడ్ క్రాస్ సంస్ద ప్రజల ఆరోగ్యానికి ఒక చిహ్నం అని అన్నారు. స్వచ్చందంగా,నిష్పక్షపాతంగా ఒక జీవితాన్ని ప్రసాదించాలనే ఉద్దేశ్యంతో మానవతా వాధాన్ని చాటేలా అనేక కార్యక్రమాలను నిర్వహిస్తుందని అందులో భాగంగా విద్యార్దులను ప్రోత్సహించేందు ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తుందని తెల్పారు. అదేవిదంగా జిల్లా విద్యాశాఖ అధికారి నారాయణరెడ్డి మాటలాడుతు ప్రభుత్వ బడులలో ఉన్నత మైన విద్యను అందిస్తున్నామని అందుకే పదికి పది సాధింస్తున్నారు తమ పిల్లలు అని అన్నారు. ఈ కార్యక్రమములో ఇండియన్ రెడ్ క్రాస్ స్టేట్ సభ్యులు ఆర్ మహేందర్‌రెడ్డి,జిల్లా చైర్మన్ లక్ష్మినరసింహ్మారెడ్డి వైస్ చైర్మన్ దిడ్డి బాలాజీ,డివిజన్ చైర్మన్ సద్ది వెంకట్‌రెడ్డి,డైరెక్టర్లు కొడారి వెంకటేశ్,జంపాల అంజయ్య,తదితరులు పాల్గోన్నారు.

# ప్రభుత్వ బడులలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే విద్యా భోధన

## – గునుగుంట్ల కల్పనా శ్రీనివాస్

భువనగిరి, మేజర్‌న్యూస్ : ప్రో॥జయశంకర్ బడిబాట కార్యక్రమములో భాగంగా మండల పరిదిలోని అనాజీపురం గ్రామములోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మరియు ప్రాథమికోన్నత పాఠశాల ఎంచ్‌ఎంల అహ్వానం మేరకు జిల్లా ఎంపిటిసి ఫోరంల అధ్యక్షురాలు గునుగుంట్ల కల్పనా శ్రీనివాస్ బడిబాట కార్యక్రమములో పాల్గోని రాష్ట్ర ప్రభుత్వం విద్యార్దులకు ఉచితంగా అందిస్తున్న పాఠ్యపుస్తకాలను తమ చేతుల మీతగా అందించారు. ఈ సందర్భంగా మాటలాడుతు ప్రభుత్వ బడులలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ఉండడం వలన విద్యార్దులకు చక్కనైన విద్య అందుతుందని తెల్పారు. రాష్ట్ర ప్రభుత్వ అన్ని ప్రభుత్వ బడులలో మౌళిక వసతులను కల్పించడం జరిగినదని తెల్పారు. ప్రైవేట్ బడుల కన్న ప్రభుత్వ బడులే మిన్న అని తెల్పారు.



# ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా వ్యవస్దపై కరువైన పర్యవేక్షణ

## – గజరాజు కాశీనాధ్



ఆత్మకూర్(ఎం), మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలో అటు ప్రభుత్వ మరియు ఇటు ప్రైవేట్ విద్యా వ్యవస్దలో సంబందిత అధికారుల పర్యవేక్షణ కరువైనదని బిజెపి మండల పార్టీ అధ్యక్షులు గజరాజు కాశీనాద్ అన్నారు. విద్య మాత్రమే కాకుండ పాఠశాలలో విద్యార్దులకు కావలసిన మౌళిక వసతులను కల్పించడంలో ఘోరంగా విఫలం చేందిన కూడ అధికారులు చర్యలు తీసుకోకపోవడం విడ్డూరం అని తెల్పారు. ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలు అధిక ఫీజులు వసూలు చేస్తు,తర్ఫీదు పోందని తక్కువ జీతాలకు ఉపాధ్యాయులను ఏర్పాటు చేసుకుని,లాబాలను ఘడిస్తున్న వారిపై అధికారులు ఏలాంటి చర్యలు తీసుకోవడంలేదని ఆరోపించారు. విద్యార్దుల తల్లిదండ్రుల దగ్గర నుండి ముక్కు పిండి ఫీజులను మాత్రము వసూలు చేస్తున్నారని,వారి ధౌర్జన్యంను అధికారులు అడ్డుకట్ట వేయాలని కోరారు. ముఖ్యమంగా ప్రైవేటు ప్రాఠశాలలో తమకు ఇష్టం వచ్చిన అకాడమీ పుస్తకాలను తీసుకు వచ్చి అధిక రేట్లకు అమ్ముతున్నారని తెల్పారు. ఏ ఒక్క ప్రైవేట్ పాఠశాలలో ఆట స్దలం కూడ లేదని,మౌళిక వసతులు కూడ లేవని ఆరోపించారు. మండలానికి ఎంఈఓను నియమించాలని కోరారు. కాంగ్రేస్ పార్టీ ఉచిత పధకాలతో కాలం వెలధీస్తున్నారని తెల్పారు. రానున్న కాలంలో బిజెపి పార్టీ ఆద్వర్యంలో ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్దలలో పరిశీలన చేసి,ఉద్యమాలు చేస్తామని తెల్పారు.

### జూన్ 15,16 తేదిలలో భువనగిరిలో జరుగు

# సిపిఎం రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

## – కల్లూరి మల్లేషం



ఆత్మకూర్(ఎం) మేజర్‌న్యూస్ఃజూన్ 15,16 తేదిలలో భువనగిరి పట్టణంలోని వైఎస్ఆర్ ఫంక్షన్ హల్‌లో జరుగు సిపిఎం పార్టీ రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కల్లూరి మల్లేషం తెల్పారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో అందుకు సంబందించిన కరపత్రంను విడుదల చేసి మాటలాడుతు దేశంలో మతోన్మాదం పెట్రేగిపోతుందని,రాష్ట్రంలో జరుగుతున్న రాజకీయ పరిణామాలు,మనం నిర్వహించాల్సిన పోరాటాలపై మరియు ఇతర అంశాలపై ఈ తరగతులలో చర్చించడం జరుగుతుందని తెల్పారు. అదేవిధంగా పలు అంశాలపై భోధించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమములో మండల కార్యదర్శి వేముల బిక్షం,సీనియర్ నాయకులు రచ్చ గోవర్దన్, మండల కమీటి సభ్యులు రాచమల్ల సత్తయ్య, సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గోన్నారు.

# యూనిఫామ్స్ పుస్తకాలు పంపిణీ

నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని ఎంపీపీఎస్ పాఠశాల నందు బుధవారం పాఠశాల ప్రారంభోత్సవం సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు యూనిఫామ్స్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భూరెడ్డి కళావతి సంజీవరెడ్డి, తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, ఎంపీటీసీ పన్నాల రమా మల్లారెడ్డి, ఏఏ పీసీ చైర్మన్, ఎంపీడీవో సునీత, మండల విద్యాధికారి రాములు నాయక్, ఎంపీఓ శశికళ,ఏపీఎం కరుణాకర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, అంగన్వాడి కార్యకర్తలు, మహిళా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# పాఠశాలలు పునఃప్రారంభం...

## పాఠ్య పుస్తకాలు, వ్రాత పుస్తకాలు అందజేత



పాలకీడు, మేజర్‌న్యూస్ : వేసవి సెలవులు ముగియడంతో రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలలు పునఃప్రారంభించారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా మండల విద్యాదికారి పి. చత్రు నాయక్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని జెడ్పిహెచ్ఎస్, ఎంపిపిఎస్ జానపహాడ్ పిల్లలకు ఎంపిపి గోపాల్ నాయక్ చేతుల మీదుగా పాఠ్యపుస్తకాలను, నోట్ బుక్స్, ఏకరూప దుస్తులు అందజేశారు. పిల్లలకు కార్పోరేట్ స్కూళ్లకు ధీటుగా నాణ్యమైన విద్య అందించాలని సూచించారు. కార్యక్రమంలో ఎమ్మార్వో శ్రీదేవి, ఎంపిడిఓ లక్ష్మి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ లత, ఏపిఎం అనురాధ, ప్రధానోపాధ్యాయులు రామిరెడ్డి, కిరణ్ కుమార్, పాఠశాలల ఏఏపిసి చైర్మన్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

**నేరేడుచర్ల :** ప్రొఫేసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా పాఠశాలల





పునఃప్రారంభోత్సవం సందర్భంగా నేరేడుచర్ల మున్సిపాలిటీలోని జెడ్పిహెచ్ఎస్ నేరేడుచర్ల నందు మండల విద్యాధికారి పానగోతు చత్రు నాయక్ ఆధ్వర్యంలో ముఖ్య అతిథి జెడ్పిటిసి రాపోలు నరసయ్య చేతుల మీదుగా విద్యార్థిని విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకములు, రాత పుస్తకములు, ఏకరూప దుస్తులు అందజేశారు. ప్రభుత్వం పాఠశాలల పునః ప్రారంభ రోజునే విద్యార్థిని విద్యార్థులకు సారూప్యదుస్తులు పాఠ్య పుస్తకాలు నోట్ పుస్తకాలు అందించడం ఆనందదాయకమని అమ్మ ఆదర్శ పాఠశాలల చైర్మన్లు సభ్యులు స్వయం సహాయక సంఘాల సభ్యుల కృతితో ఇంత తొందరగా విద్యార్థులకు అందించడం విద్యార్థులకు ఎంతో స్ఫూర్తినిస్తుందని ఇదే ఉత్సాహంతో విద్యార్థిని విద్యార్థులు వీటిని సద్వినియోగం చేసుకొని చదువులో రాణజంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సైదులు, మున్సిపల్ కమీషనర్ అశోక్ రెడ్డి, ఎంపీఓ విజయ కుమారి, ఎంఎన్ఓ పి సత్యనారాయణ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు బట్టు మధు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

**నిడమనూర్ :** వేసవి కాల సెలవుల అనంతరం నూతన విద్యా సంవత్సరంలోకి అడుగెడుతున్న విద్యార్థినీ విద్యార్థులతో బడి గంట మొదలైంది. పాఠశాల ప్రారంభోత్సవ విద్యా సంవత్సరంలో బుధవారం తుమ్మడం ప్రభుత్వ పాఠశాలలో 50 శాతం మంది విద్యార్థులు హాజరయ్యారు. విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, పుస్తకాలు, ఏకరూప దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల నోడల్ అధికారి లావూరి వెంకన్న, ఆదర్శ పాఠశాల చైర్మన్ కొండమ్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



**కోదాడ టౌన్ :** ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య లభిస్తుందని మునిసిపల్





చైర్మన్ సామినేని ప్రమీల పేర్కొన్నారు. కోదాడ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలను పంపిణీ చేసి మాట్లాడారు. ఎంఈఓ సలీం షరీఫ్, వైస్ ఎంపీపీ మల్లెల రాణి, కమిషనర్ రమాదేవి, ఎంపీడీఓ పాండురంగా, ఇన్‌చార్జీ హెచ్‌ఎం శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



**హాలియా :** మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల పాలెం యందు విద్యార్థుల ఏకరూప దుస్తుల(యూనిఫామ్) పంపిణీ కార్యక్రమం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మద్దెల ప్రసాద్, స్వయం సహాయక బృందాల, శివర్ల కళావతి ఏపిఎం, సీసీ మద్దెల సైదయ్య, ఉపాద్యాయులు కన్నెబోయిన వెంకన్న, సోమగాని శ్రీనివాస్, అంగన్వాడి టీచర్ కె.జయమ్మ పాల్గొన్నారు.

**యాదగిరిగుట్ట :** తల్లిదండ్రులు తమ పిల్లలను అర్హత గల ఉపాధ్యాయులు కలిగిన



ప్రభుత్వ బడుల్లో చేర్పించాలని యాదగిరిగుట్ట ఎంపీపీ చీర శ్రీశైలం పిలుపునిచ్చారు. బుధవారం గుట్ట పట్టణ, మండల వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు పునర్ ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా విద్యార్థులకు ఉచితంగా పాఠ్య పుస్తకాలు, ఏకరూప దుస్తులను అందజేశారు. ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, ప్రజా ప్రతినిధులు, విద్యా కమిటీ చైర్మన్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

**మోత్కూర్ :** మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలోని జెడ్‌పి పాఠశాలలో నిర్వహించిన



బడిబాట కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ పాల్గొని పాఠశాల విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, యూనిఫాం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థులకు కల్పించే పథకాలు, సౌకర్యాలను సద్వినియోగం చేసేకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గుర్రం కవిత లక్ష్మీ నర్సింహ్మారెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి గోపాల్ రెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గుండగోని రామచంద్రగౌడ్, డాక్టర్ జి లక్ష్మీ నర్సింహ్మారెడ్డి, వెంకన్న కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధ్యాపకబృందం పాల్గొన్నారు.

**శాలిగౌరారం :** ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా సౌకర్యాలను ప్రభుత్వం కల్పిస్తుందని తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామేల్ అన్నారు. జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలోని పెర్కకొండారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫాం, అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఊరు అన్నాక బడి ఉండాలి బడి ఉన్న కాడ పిల్లలు ఉండాలని అన్నారు. పిల్లలను ప్రభుత్వ పాఠశాలకే పంపించాలని



తల్లిదండ్రులను కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి ఎర్ర రనీలా యాదగిరి, ఎంఈఓ నాగయ్య, ఎంపిడివో లక్ష్మయ్య, పాఠశ్లా ప్రధానోపాధ్యాయులు, మందుల సైదులు, భూపతి సత్యనారాయణ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

**చండూర్ :** బడిబాటలో భాగంగా విద్యా సంవత్సరం మొదటి రోజున హాజరైన





విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను దస్తులను మున్సిపల్ చైర్మన్ తోకల చంద్రకళ అందజేశారు. బుధవారం చండూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులకు ప్రభుత్వం అందజేసే సౌకర్యాలను ఉపయోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తోకల వెంకన్న, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ విజయ, ప్రధానోపాధ్యాయులు ఎడ్ల భిక్ష ం, అరుణ, టిఎంసి సరిత, మమత, వాసంతి, నరసింహారావు, సైదులు, నాగరాజు, కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి, యాదయ్య, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

**చివ్వెంల :** పాఠశాలలను ప్రారంభించిన రోజునే విద్యార్థులకు ఏకరూప దుస్తులు,



పుస్తకాల పంపిణీ చేసిన స్పెషల్ ఆఫీసర్ జగదీశ్వర్ రెడ్డి బుధవారం మండల కేంద్రంలోని చివ్వెంల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బడిబాటలో భాగంగా ఏర్పాటు చేసిన ఉచిత పుస్తకాలు ఏకరూప దస్తులు పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ ప్రభుత్వం పాఠశాలలో అన్ని వసతులు కల్పించి ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్య ఉండే విధంగా ప్రభుత్వం అన్ని వసతులు కల్పించిందని ఆయన పేర్కొన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలలో భాగంగా ఇప్పటి వరకు జిల్లాలో 536 పాఠశాల గాను 300 పాఠశాలలో పనులు పూర్తయినవని రాష్ట్రాల్లో ఎన్నికల సందర్భంగా కోడ్ ఉన్నందున ఇంకా 236 పాఠశాలలో పనులు పూర్తి కాలేదని వారంలోగా పనులు పూర్తి చేస్తారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో పూర్తి సౌకర్యాలతో కూడిన నాణ్యమైన విద్యబోధన అందించేందుకు ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాలల కమీటీ ఆధ్వర్యంలో పాఠశాలలో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కృష్ణయ్య, ఎంపీడీవో సంతోష్, ప్రాజెక్ట్ డైరెక్టర్ రాంబాబు, ప్రధానోపాధ్యాయురాలు కళారాణి, అమ్మ ఆదర్శ పాఠశాల అధ్యక్షురాలు ఎల్లమ్మ, ప్రైమరీ స్కూల్ హెడ్‌మాస్టర్ సాయి రెడ్డి, రమేష్, దేగల కృష్ణ, సుజాత, నిర్మల, అరుణ, వరలక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నాగం సుధాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు



నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి జన్మదిన వేడుకలను మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పసుల అశోక్ యాదవ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాగం సుధాకర్ రెడ్డి దంపతులను గజమాలతో సత్కరించి శాలువాలతో సన్మానించారు. అనంతరం కేకులను కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకులు నెల్లుట్ల మహేష్ ఇరువు కిరణ్ కుమార్, బంటు బద్రి, మూడ్ మోహన్ నాయక్, మట్టి నరేష్ ములకలపల్లి గణేష్, మడ్డి శ్రావణ్, బంటు క్రాంతి, సోషల్ మీడియా కోఆర్డినేటర్ బోల్క సైదులు యాదవ్, ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు బొల్లెద్దు నాగయ్య, ఎన్ ఎస్ యు ఐ నాయకులు ఉప్పుల మురళి యాదవ్, మరికంటి అశోక్, పంతం సాయి, చిర్ర శ్రీనాథ్, మరికంటి అశోక్, పంతం సాయి, అనంతల మహేష్, రాము గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య లభిస్తుంది

### ఎమ్మెల్యే మందుల సామేల్



తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య లభిస్తుందని ఎమ్మెల్యే మందుల సామెల్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని అన్నారం గ్రామంలో ని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడినారు. ప్రభుత్వ పాఠశాలలో చదివిన వారు ఉన్నత ఉద్యోగాలలో ఉన్నారని అందువలన తమ పిల్లవావాండ్రని ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని కోరినారు. నా వంతుగా నియోజకవర్గం లోని అన్ని పాఠశాల అభివృద్ధికి పాటు పాడుతా నని అన్నారు. బాగ చదువుకొని , మీ తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తేవాలని విద్యార్థులను కోరినారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రమణారెడ్డి, ఎంపీడీవో కె శేషు కుమార్, ఎంఈఓ లింగయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గురువయ్య, ఉపాధ్యాయులు బింగి లక్ష్మయ్య , నరేందర్, పద్మ దేవేందర్ ,జూనియర్ అసిస్టెంట్ సోమయ్య తదితర ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతుపై తూటా

చందంపేట, మేజర్‌న్యూస్ ః రైతాంగ ఆత్మహత్యలు నివారిస్తామని, రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని హామీలిచ్చి కేంద్రంలోను, మధ్యప్రదేశ్‌లోను అందలమెక్కిన బీజేపీ ప్రభుత్వాలు అన్నదాతలపైనే తుపాకీ ఎక్కుపెట్టడం హేయమైన చర్య. ఒకవైపు కార్పొరేట్లకు ఊడిగం చేస్తూ మరో వైపు రైతులను పిట్టలను కాల్చినట్టు కాల్చిపడేసిన పాలకుల కిరాతకాన్ని ఎంత ఖండించినా తక్కువే. మధ్యప్రదేశ్‌లో రైతులు తాము పండించిన పంటకు మద్దతు ధర కావాలని అడిగారు. ఎన్నికల ముందు బీజేపీ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని మాత్రమే వారు కోరారు. రైతులపైకి పోలీసులను ఉసిగొల్పి ఆరుగురిని పొట్టనబెట్టుకోవడం దుర్మార్గం. సమస్యను చర్చల ద్వారా పరిష్కరించుకోవడం ప్రజాస్వామ్య వ్యవస్థలో ఏ ప్రభుత్వమైనా నిర్వర్తించాల్సిన కనీస బాధ్యత. దీనిని విస్మరించి నిరంకుశంగా అణచివేయాలని చూడడం అప్రజాస్వామికం. మధ్యప్రదేశ్‌లో మొదట ఒక జిల్లాలో ప్రారంభమైన రైతుల ఆందోళన క్రమంగా రాష్ట్రంలోని మిగతా అన్ని జిల్లాలకు విస్తరించింది. మందసోర్, పిప్లియామండీ ప్రాంతాల్లో ప్రభుత్వం తీవ్ర నిర్బంధాన్ని ప్రయోగించి రైతుల పోరాటాన్ని అణచివేయాలని చూసింది. ఈ పాపంలో శివరాజ్ సింగ్ చౌహాన్ ప్రభుత్వంతో పాటు కేంద్ర ప్రభుత్వానికీ వాటా వుంది. మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేండ్లు గడిచినా రైతాంగాన్ని ఆదుకునేందుకు ఎలాంటి చర్య తీసుకోలేదు. ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా అమలు చేయలేదు. నయా ఉదారవాద విధానాలతో ఇప్పటికే సంక్షుభితంగా మారిన వ్యవసాయరంగం మోడీ ప్రభుత్వ నిర్వాకం వల్ల మరింత తీవ్ర సంక్షోభంలోకి నెట్టబడింది. మధ్యప్రదేశ్‌లో కాల్పులు దీనికి పరాకాష్ట. కేవలం ఒక్క మధ్యప్రదేశ్‌లోనే కాదు, బీజేపీ పాలిత రాష్ట్రాల్లోను, దాని మిత్రపక్షాలు అధికారంలో వున్న రాష్ట్రాల్లోను రైతు వ్యతిరేక విధానాలు ఉధృతంగా అమలవుతున్నాయి. మొత్తం రైతు ఆత్మహత్యల్లో 60శాతం దాకా ఈ రాష్ట్రాల్లోనే చోటు చేసుకున్నాయని అధికారిక గణాంకాలే వెల్లడిస్తున్నాయి. మొదట గుజరాత్ రైతాంగం వీధుల్లోకి వచ్చింది. నేడు మహారాష్ట్రలో రైతాంగ పోరాటాలు ఉధృతంగా సాగుతున్నాయి. ఒక రకంగా చెప్పాలంటే ఈనాడు బీజేపీ ప్రభుత్వ విధానాలపై ఈ దేశ రైతాంగం తిరుగుబాటు చేస్తోంది. మధ్యప్రదేశ్‌లో రైతాంగ పోరాటం, మహారాష్ట్రలో రైతులు వారం రోజుల పాటు నిర్వహించిన సమ్మె, రాష్ట్ర బంద్ అసాధారణమైనది. మధ్యప్రదేశ్, మహారాష్ట్ర అనే కాదు, మిగతా రాష్ట్రాల్లోనూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలపై రైతాంగంలో ఆగ్రహం రగుల్కొంటోంది. చత్తీస్‌ఘడ్, హర్యానా, జార్ఖండ్‌ల్లో రైతాంగ పోరాటాలు సాగుతున్నాయి. రైతుల పోరాటానికి బాసటగా నిలవాలని సామాజిక కార్యకర్త అన్నా హజారేను రైతు సంఘాలు కోరగా ఆయన అందుకు నిరాకరించారు. ఇది ఆయన సంకుచిత ధోరణికి నిదర్శనం. ఎఐకెఎస్, ఇతర రైతు సంఘాల ఆధ్వర్యాన మహారాష్ట్ర రైతులు పట్టుదలతో పోరాడుతున్నారు. రైతులు తమ నిరసనలో భాగంగా వ్యవసాయోత్పత్తులను పట్టణాలకు సరఫరా చేయడానికి నిరాకరిస్తున్నారు. వాటిని రోడ్లపై పారబోస్తున్నారు. మహారాష్ట్రలోని ఫడ్నవీస్ ప్రభుత్వం రైతులతో చర్చించి సామరస్యంగా దీనిని పరిష్కరించుకోవడానికి బదులు ఈ ఉద్యమాన్ని అణచివేయాలని చూడడం అవివేకం. తమిళనాడులో 140ఏండ్లలోనే అతి పెద్దకరువు గత సంవత్సరం చోటు చేసుకుంది. ఈ కరువు బారిన పడి ఇప్పటివరకు 400మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. ఈ విపత్కర పరిస్థితినుంచి తమిళనాడును ఆదుకునేందుకు 40వేల కోట్ల ప్యాకేజీ కావాలని తమిళనాడు రైతులు నలభై రోజులకుపైగా ఆందోళన నిర్వహించారు. రాజధాని ఢిల్లీలో దిక్కులు పిక్కటిల్లేలా నినదించారు. రైతులు ఎంత ఘోషించినా రుణమాఫీ చేసే ప్రసక్తే లేదని కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ తెగేసి చెప్పారు. కరువుతో అల్లాడుతున్న తమిళనాడుకు ఇంతవరకు పైసా కూడా సాయం చేయలేదు. పైగా సుప్రీం కోర్టులో దీనిపై కేంద్రం తన వాదన వినిపిస్తూ తమిళనాడులో రైతులెవరూ ఆత్మహత్య చేసుకోలేదని చెప్పింది. ఇది తమిళప్రజలతో క్రూర పరిహాసమాడటమే. రైతులను ఉద్ధరించేందుకే తెచ్చానని ఘనంగా చెప్పుకున్న ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన రైతులకు అక్కరకు రాలేదు. కానీ కార్పొరేట్ బహుళజాతి కంపెనీలకు దండిగా కాసులపంట పండించింది. ఫసల్ బీమా యోజన కింద 2016-17లో ప్రయివేట్ బీమా కంపెనీలు ప్రీమియం రూపంలో రైతుల నుంచి 21,500 కోట్లు దండుకున్నాయి. గత ఖరీఫ్ సీజన్‌లో రైతులు పరిహారం కింద 4,270 కోట్లు క్లెయిమ్ చేయగా, 714 కోట్లు మాత్రమే ఇచ్చాయి. దీనిని బట్టి ఈ ఫసల్ బీమా యోజన ఎవరికోసం ఉద్దేశించిందో ఇట్టే అర్థమవుతోంది. వ్యవసాయరంగంలోకి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను ఆహ్వానించడం, మేడ్ ఈజీ బిజినెస్ వంటి విధానాల ద్వారా మోడీ సర్కార్ ఈ రంగాన్ని మరింత సంక్షోభంలోకి నెడుతున్నది. దీనికి వ్యతిరేకంగా గ్రామీణ పేదలు, రైతులు, వ్యవసాయ కూలీలు, ఆదివాసీలు సమైక్య పోరాటాలను ఉధృతం చేయడం ఒక్కటే మార్గం.

# వివక్ష లేని సమాజం కోసం

సమాజంపై అవగాహన ఎందరికో ఉండొచ్చు... మార్చాలనే తపన కొందరికే ఉంటుంది. అలా తపించే వారిలో ప్రొఫెసర్ లక్ష్మి ఒకరు. సమానత్వం, వివక్ష లేని మరో సమాజం కోసం నిరంతరం పోరాడుతున్నారు. విద్యార్థి దశ నుంచే హ్యూమనిస్టుగా, యాక్టివిస్టుగా స్త్రీ సమానత్వం కోసం గొంతు విప్పారు. ఉస్మానియా ఆర్ట్స్ కాలేజీకి మొదటి మహిళా ప్రిన్సిపల్‌గా చరిత్ర సృష్టించారు. రిటైర్‌మెంట్ తర్వాత కూడా స్త్రీ సమస్యలపై తన పోరాటం ఆపలేదు. ముఖ్యంగా ఇటీవల రాష్ట్రంలో పెట్రేగుతున్న కుల దురహంకార హత్యలకు వ్యతిరేకంగా తన గొంతు విప్పుతున్న ఆమెతో మానవి సంభాషణ...

ఇటీవల మన రాష్ట్రంలో కులదురహంకార హత్యలు బాగా జరుగుతు న్నాయి. వీటికి కారణం ఏమిటి?

ఇవి గతంలో కూడా ఉన్నాయి. అయితే బయటకు వచ్చే వాటి సంఖ్య చాలా తక్కువ. ఇప్పుడు మీడియా పెరిగిపోవడం వల్ల బయటకు ఎక్కువగా వస్తున్నాయి. కులం, మతం, మూఢనమ్మకాలు, సంప్రదాయాలు, ఇలా వీటన్నింటి వల్ల తల్లిదండ్రులు, కులపెద్దలు పిల్లల ఇష్టాలను అంగీకరించడం లేదు. రోజురోజుకు సమాజంలో కుల సమస్య పెరిగిపోతుంది. అందుకే ఈ హత్యలు జరుగుతున్నాయి.

ఈ వివాహాల వల్ల అమ్మాయిలు ఎదుర్కొంటున్న సమస్యలు?

మొదట తల్లిదండ్రులు ఆమె ప్రేమను అంగీకరించరు. ఇంట్లో వాళ్ళ ఇష్టాన్ని కాదని పెండ్లి చేసుకుంటే ఇల్లు వదిలి వెళ్ళిపోవాలి. సమాజం కూడా అమ్మాయి నిర్ణయాన్ని స్వాగతించదు. ఇలాంటి పరిస్థితుల్లో ఒక్కరికైనా ఉద్యోగం లేకపోతే బతకడం కష్టం. ఆర్థిక ఇబ్బందులు వస్తాయి. ఈ ప్రభావం అమ్మాయిలపైనే ఎక్కువగా ఉంటుంది.

అసలు తమ జీవిత భాగస్వామిని ఎంచుకునే అవకాశం అమ్మాయిలకు ఎంత వరకు ఉందంటారు?

ఈ పితృస్వామ్య సమాజంలో ఆడపిల్లతో పాటే ఆంక్షలు, కట్టుబాట్లు కూడా పుడతాయి. ఎలాంటి బట్టలు వేసుకోవాలి?, ఎలా మాట్లాడాలి?, ఏం తినాలి?, ఎంత తినాలి? వరకు అన్నీ ఆంక్షలే. పెండ్లి సంబంధం వస్తే 'ఈ అబ్బాయి నాకు ఇష్టం లేదు' అని అంటే 'నోరుమూసుకో ఇంకెవరికీ చెప్పకు, నీ చెల్లెళ్ళకు పెండ్లి కాదు' అంటారు. రాజ్యాంగం ప్రకారం వివాహానికి సంబంధించి సమ్మతి హక్కు అమ్మాయికి ఉంది. కానీ దాన్ని ఎవ్వరూ పట్టించుకోరు. అమ్మాయికి జీవిత భాగస్వామిని ఎంచుకునే హక్కు, భావప్రకటనా స్వేచ్ఛ కల్పించాలి.

తల్లి ఇంటి పేరు, కులం పెట్టుకోవడంలో ఎన్నో ఆటంకాలు ఉన్నాయి. దీని గురించి మీరేమంటారు?

ఏ బిడ్డకైనా తల్లి ఒక వాస్తవం, తండ్రి ఓ నమ్మకం. తొమ్మిది నెలలు మోసిన తల్లి కులం బిడ్డకు వర్తించదంటారు. ఇది సరైనది కాదు. గతంలో స్కూల్లో తండ్రిపేరే అడిగేవారు. కానీ మహిళా ఉద్యమాల ఫలితంగా తల్లిపేరు కూడా చేర్చు కోగ లిగాం. అలాగే ఓ కేసులో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం పిల్లలు తల్లిదండ్రుల కులాల్లో తమకు ఇష్టమైన ఏ కులాన్నైనా పెట్టుకోవచ్చు.

మొదటి నుంచి మానవీయ విలువలతో పెరిగారు. మీ బాల్యం ఎలా గడిచింది?

మాది మిర్యాలగూడ. అక్కడే పుట్టి, పెరిగాను. అమ్మ విరాటమ్మ, నాన్న రామచంద్రయ్య. ఇద్దరూ వ్యవసాయం చేస్తారు. అమ్మ చాలా కష్టపడేది.

మా ఇంట్లో అన్ని కులాల వారినీ సమానంగా చూసేవారు. మేము ఎనిమిది మంది సంతానం. మా అమ్మ చదువు కోలేదు. నాన్న కొద్దిగా చదువుకు న్నారు. కానీ.. సామాజిక అవగాహనతో మమ్మల్ని చదివించారు. అయితే పదో తరగతి పూర్తి కాగానే ఆడపిల్లకు పెండ్లి చేయాలి అని భావించే పల్లెటూరు మాది. నాకూ అలాగే చేయాలనుకున్నారు. అయితే నేను ఒప్పుకోలేదు. స్కూల్ టాపర్ కావడంతో అన్నయ్యలు సపోర్ట్ ఇచ్చి ఇంటర్‌లో చేర్చారు. తర్వాత ఖమ్మంలో మా అన్నయ్య ఇంట్లో ఉండి అక్కడే డిగ్రీ చేశాను. మళ్ళీ ఇంటికి వెళితే పెండ్లి చేస్తారని అటునుంచి అటే స్నేహితులతో కలిసి హైదరాబాద్ వెళ్ళి పీజీకి ఎన్‌ట్రన్స్ రాశాను. మా ఊరి నుంచి ఎంట్రన్స్ రాసిన వారిలో యూనివర్సిటీలో సీటు వచ్చింది నాకొక్కదానికే. దాంతో ఊళ్ళో అందరూ మెచ్చుకున్నారు. దాంతో అమ్మానాన్నలు గర్వపడ్డారు. నేను ధైర్యం చేసి ఇంటికి వెళ్ళి డబ్బులు తెచ్చుకుని పీజీ పొలిటికల్ సైన్స్‌లో చేరాను. అలా మా కుటుంబంలో ఉన్నత విద్యను చదవిన మొదటి ఆడపిల్లను నేనే.

టీచింగ్‌వైపుకు ఎందుకు వచ్చారు?

పీజీ పూర్తి చేసిన తర్వాత బ్యాంక్ ఉద్యోగం కూడా వచ్చింది. కానీ ఆ టేబుల్ వర్క్ చేయడానికి మనసు అంగీకరించలేదు. ఎమ్‌ఫిల్‌లో చేరాను. తర్వాత 'మహిళా నాయకత్వం' అనే అంశంపై పీహెచ్‌డీ చేశాను. ఎప్పటికైనా అవినీతి ఉండని జాబ్ చేయా లనుకున్నాను. అప్పట్లో అలాంటి జాబ్ టీచింగ్. దాంతో ఇక టీచింగ్ చేయాలని నిర్ణయించుకున్నాను. ఈ వృత్తిలోకి వచ్చిన తర్వాత యంగ్ టీచర్, బెస్ట్ టీచర్ అవార్డు తీసుకున్నాను. 2002లో ప్రొఫెసర్‌గా, తర్వాత ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపల్‌గా బాధ్యతలు నిర్వహించాను.

మరి యాక్టివిస్టుగా ఎలా మారారు?

విద్యార్థినిగా లేడిస్ హాస్టల్ వార్డెన్‌గా బాధ్యతలు చూసేదాన్ని. అక్కడే అనేక విద్యార్థి సంఘాలతో పరిచయాలు ఏర్పడ్డాయి. మా హాస్టల్లో పని చేసే వర్కర్లు ఉండే బస్తీలకు వెళ్ళి వాళ్ళకు అక్షరాలు నేర్పించేవాళ్ళం. యూనివర్సిటీలో ఏ అన్యాయం జరిగినా వ్యతిరేకించేవాళ్ళం. సమస్య పరిష్కారమయ్యే వరకు పోరాటం చేసేవాళ్ళం. జెండర్ సమస్యపై, సేవ్ గర్ల్ చైల్డ్ లాంటి ఎన్నో కార్యక్రమాలు చేశాం. ఉమెన్స్ స్టడీ సెంటర్ డైరెక్టర్‌గా మరెన్నో కార్యక్రమాలు చేశాం. ముఖ్యంగా అమ్మాయిలకు లీగల్, సోషల్ కౌన్సెలింగ్ ఇచ్చేవాళ్ళం.

మీదీ కులాంతర వివాహమే కదా, ఏమైనా సమస్యలు ఎదుర్కొన్నారా?

సమస్యలేమీ లేవు. మా వారి పేరు శివాజీ. ఆయన నాతో పాటు పీహెచ్‌డీలో చేశారు. దండలు కూడా మార్చుకోకుండా రిజిష్టర్ ఆఫీస్‌కు వెళ్ళి సంతకాలు పెట్టి వచ్చేశాం. పెద్దలు మాత్రం రిసెప్షన్ ఏర్పాటు చేశారు. ఆయనా లెక్చరర్‌గా చేసేవారు. అది మానేసి ప్రస్తుతం 'సర్వ్' అనే సోషల్ ఆర్గనైజేషన్‌లో పని చేస్తున్నారు. గ్రామాల్లో దళితులు, చెంచుల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారు. మాకు ట్రిపులెట్ బేబీస్. ముగ్గురు బాబులు. ప్రస్తుతం ఇంటర్ పూర్తి చేసి పై చదువులకు సిద్ధంగా ఉన్నారు.

ఇన్ని బాధ్యతలు నిర్వర్తించారు. మీరెప్పుడైనా జెండర్ సమస్యను ఎదుర్కొన్నారా?

నేను స్ట్రాంగ్. అందుకే నా జోలికి ఎవ్వరూ రారు. అయితే యూనివర్సిటీలో జెండర్ సమస్యలు చాలా ఉన్నాయి. వీటిపై కచ్చితంగా పని చేసేవాళ్ళం. ఇప్పటికీ చేస్తున్నాం.

సరైన గైడెన్స్ ఇస్తే...

మహిళలు ఓ వ్యక్తిత్వంతో పెరగాలి. చదువుకోవాలి. స్వతంత్రంగా బతికే హక్కు ఉంది అని నమ్మాలి. నీ శరీరంపై నీకు హక్కు ఉండాలి. తనలో ఉన్న శక్తిని గుర్తించాలి. నేను ఆడపిల్లను అనే భావనను పక్కన పెట్టాలి. శారీరకంగా, మానసికంగా స్ట్రాంగ్‌గా ఉండాలి. నా కెరీర్‌లో ఎంతో మంది విద్యార్థులను చూశాను. యువతకు సరైన గైడెన్స్ ఇస్తే మంచి దారిలో వెళతారు. నా దృష్టిలో టీచర్ అంటే పుస్తకాల్లో ఉండేది నాలుగ్గోడల మధ్య చెప్పడం కాదు, సమాజం గురించి, జీవితం గురించి నేర్పాలి. ఉపాధ్యాయులు ఇలా చేయగలిగితే ప్రతి అమ్మాయి, అబ్బాయి ఆణిముత్యాల్లా తయారవుతారు. ప్రత్యేక చట్టం కావాలి దేశంలో సమసమాజం రావాలన్నా.

# యాదగిరిగుట్టలో కేక్ కట్ చేస్తున్న రేగు బాల నరసయ్య



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అభివృద్ధి ప్రదాత శ్రీ నారా చంద్రబాబునాయుడు నాలుగోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణం శ్రీకారం చేయుచున్న సందర్భంలో బుధవారం యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలో యాదగిరిగుట్ట మండల పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి సంబరాలలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆలేరు నియోజకవర్గ ఇన్చార్జి రేగు బాల నరసయ్య బాణాసంచాగాల్చి కక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాల నరసయ్య మాట్లాడుతూ అభివృద్ధి అంటే చంద్రబాబు నాయుడు చంద్రబాబు నాయుడు అంటేనే అభివృద్ధి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో భువనేర్ పార్లమెంటరీ పార్టీ కార్యదర్శి తుర్కపల్లి మండల పార్టీ అధ్యక్షులు గుండా భాస్కర్, యాదగిరిగుట్ట మండల పార్టీ అధ్యక్షులు మచ్చ నరసింహ గౌడ్, ప్రధాన కార్యదర్శి కళ్లెం బాబురావు గౌడ్, పట్టణ శాఖ అధ్యక్షులు చిత్తర్ల శ్రీనివాస్ గౌడ్, గుండాల మండల పార్టీ అధ్యక్షులు పొలాసువెంకన్న, నాయకులు శేషగిరిరావు, ముకర్ల శ్రీశైలం యాదవ్, రాజాసింగ్, చారి, శివరాత్రి కిష్టయ్య, వలాల నరసింహ, గంగారాం తదితరులు పాల్గొన్నారు.

# చదువుతోనే అన్ని సాధ్యం

## – ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలో బుధవారం ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట కార్యక్రమాన్ని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య,జిల్లా కలెక్టర్ హనుమంత్ కె.జెండగే ప్రారంభించారు. ఈ సందర్భంగా బడి బాట కార్యక్రమ పోస్టర్, పాంప్లేంట్‌ని ఆవిష్కరించారు. ఆ తర్వాత విద్యార్థులకు అక్షర అభ్యాసాన్ని చేయించారు. అనంతరం పాటశాల ఆవరణలో మొక్కలు నాటరు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల నృత్యాలు అందరిని అలరించాయి. ఈ సందర్భంగా బాల కార్మికులను నిర్మూలించి అందుబాటులో ఉన్న పాఠశాల చేర్పించాలన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలతో నియోజకవర్గంలో ఉన్న పాఠశాలలు అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ప్రైవేటు పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాల ఉండాలని నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందిస్తామని తెలిపారు. పిల్లల ఉజ్వల భవిష్యత్తు కొరకు ఈ పోటీ ప్రపంచంలో బాధ్యతాయుతమైన క్రమశిక్షణతో కూడిన పౌరునిగా ఎదుట కోసం మీకు అతి దగ్గరగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలో మీ పిల్లలను చేర్చాలని కోరారు.అదే విధంగా పౌష్టికాహారంతో కూడిన మధ్యాహ్న భోజనం ఉంటుందని సుశిక్షితులైన గ్రాడ్యు యేట్ పోస్ట్ గ్రాడ్యుయేట్ ఉపాధ్యాయులచే ప్రత్యేక తరగతులు ఉంటాయన్నారు. సాధారణ అభివృద్ధితో పాటు వృత్తి విద్యలు సర్టిఫికెట్స్ అందజేయడం. మంచి నాణ్యమైన సన్నబియ్యం తో భోజనాన్ని విద్యార్థులకు ఈ ప్రభుత్వం అందజేస్తుందన్నారు.





# యాదాద్రి ఆలయ అధికారులతో ప్రభుత్వ విప్ రివ్యూ సమావేశం

## భక్తులకు సకల సౌకర్యాలు కల్పించేందుకు కృషి



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదాద్రి ఆలయ అధికారులతో బుధవారం లిప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆలయ అభివృద్ధిపై, భక్తులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని ఈ సమావేశంలో మాట్లాడారు. దర్శనం చేసుకుని బయటకు వచ్చేటువంటి భక్తులకు తాత్కాలిక షెడ్డు నిర్మాణంతో వారు ప్రశాంతంగా ఉంటున్నారని ఈ విషయం పట్ల ఆలయ అధికారులకు అభినందనలు తెలిపారు. అదే విధంగా మరికొన్ని చోట్ల మూత్రశాలలు ఏర్పాటు చేయాలన్నారు. స్వాతి నక్షత్రం సందర్భంగా గిరిప్రదక్షిణ చేసే వారికి రోడ్డు నిర్మాణం పూర్తి చేసి లైటింగ్ సౌకర్యం ఏర్పాటు చేయాలన్నారు. డార్మెంటరీ హాల్‌లో పడుకునే వారి సంఖ్య ఎక్కువ ఉండేందుకు హాల్ పెంచుతున్నట్లు, తెలిపారు. అన్నదాన సత్రంలో 1000మంది భక్తులు భోజనం చేసేవిధంగా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.దాంతో పాటు కొండపైన ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.గూడురూ టోల్ గెట్ నుండి రాయగిరి కమాన్ వరకు సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని తెలిపారు. మెట్ల మార్గంపై సోలార్ షెడ్ నిర్మాణం చేసి నీటి సౌకర్యంతో పాటు, మూత్రశాలలు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఆలయంలో సెక్యూరిటీ సిబ్బందిని పెంచాలని వారికి ఒక డ్రెస్ కోడ్ ఏర్పాటు చేయాలని అన్నారు.దాంతోపాటు యాదాద్రిలోని పలు కూడళ్లలో స్వామివారి పేర్లతో నామకరణం చేయాలని సూచించారు. భక్తులకు ఎక్కువ సౌకర్యాలు కల్పిస్తే ఎక్కువ భక్తులు స్వామి వారిని దర్శించుకుంటారని అన్నారు. ఎల్ఇడి స్క్రీన్స్ ద్వారా ఆలయంలో జరిగే పూజలను ప్రజలు వీక్షించే విధంగా ఏర్పాటు చేయాలని తెలిపారు. అదేవిధంగా మీడియా వారికి మీడియా పాయింట్ కూడా ఏర్పాట్లు చేయునట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఆలయ అనువంశిక ధర్మకర్త బి. నర్సింహమూర్తి, ఆలయ ఈవో ఏ భాస్కరరావు, ప్రధాన అర్చకులు నల్లన్ దీగల్ లక్ష్మీనరసింహాచార్యులు, ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు దుస్తులు, బుక్స్ పంపిణీ



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండల వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేట్ స్కూలు ప్రారంభమయ్యాయి. మాల్ వి.టి.నగర్ జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో బుధవారం తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎంపీపీ కొండూరు. భవాని పవన్ కుమార్, జడ్పిటిసి కంకణాల ప్రవీణ వెంకటరెడ్డి, విద్యార్థినీ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ గురువారావు, హెచ్ఎం ఆడపాల వాణి, ఇన్చార్జి హెచ్ఎం కృష్ణవేణి, ఎంపీడీవో సుజాత, ఏపీవో విజయలక్ష్మి, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ ఆవుల సుజాత, గోడకొండ్ల స్పెషల్ ఆఫీసర్ జీవన్ సింగ్, పంచాయతీ సెక్రటరీ పద్మ, పిఆర్టియు మండల అధ్యక్షుడు సుధీర్, ఉపాధ్యాయులు అన్వర్, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, గ్రామ పెద్దలు తదితరులు ఉన్నారు. గోడకొండ స్పెషల్ ఆఫీసర్ మరియు ఏ.ఈ. జీవన్ సింగ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుసారం, కలెక్టర్ హరిచందన సూచన మేరకు అమ్మ ఆదర్శ పాఠశాలలో భాగంగా జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ కి 12 లక్షల 50 వేల తో విద్యార్థులకు మూత్రశాలలు మరియు వాటర్ ట్యాంక్ లు , వాటర్ పైప్ లైన్ ,స్కూలు సంబంధించిన పనులు కూడా విద్యార్థులకు ఏ ఇబ్బంది కలగకుండా చేస్తున్నామని వారు తెలిపారు.

# విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి

## ఎంఈఓ గురువా రావు

## బ్లూమ్ స్కూలును పరిశీలించిన ఎంఈఓ





చింతపల్లి, మేజర్‌న్యూస్ : విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని ఎంఈఓ .గురువా రావు అన్నారు. సమీప గ్రామాల ప్రజలకు నాణ్యమైన అతి తక్కువ ఖర్చుతో విద్యను అందించాలని బ్లూమ్ స్కూల్ ప్రారంభోత్సవంలో ఆయన మేనేజ్మెంట్కు సూచించారు.. సాగర్ హైవే పోలేపల్లి రామ్ నగర్ సమీపంలో ఉన్న ఈ బ్లూమ్ స్కూల్ చక్కటి వాతావరణం లో ఉన్నదని పిల్లలకు ఆటపాటలతో గడుపుతారని, మా పాఠశాలలో అనుభవజ్ఞులైన అధ్యాపకులు ఉన్నారని, చక్కటి బోధన చేస్తారని, ప్రతి రూముకు డిజిటల్ క్లాస్ ఏర్పాటు చేశామని, కార్పొరేట్ స్థాయిలో వసతులు ఏర్పాటు చేశామని , దీనికి విద్యార్థులు వారి తల్లిదండ్రులు సహకరించాలని స్కూల్ ప్రిన్సిపాల్ అండ్ కరస్పాండెంట్ మహమ్మద్, మన్సూర్ ఖాన్ అన్నారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ జహంగీర్ ,పాఠశాల సిబ్బంది, సుధాకర్, శేఖర్, రాములు, ఎండి.హుస్సేన్ ఖాన్, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

# మిర్యాల శ్రీ శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయ మాన్యం భూమి వేలం పాట

నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని మిర్యాల గ్రామ శ్రీ శ్రీ సీతారామచంద్రస్వామి మాన్యం భూమి 100.20 ఎకరాల భూమికి బుదవారం భూమి కౌలు వేలంపాటను ఎండోమెంట్ అధికారి కుశలయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. వేలంపాటలో ఐదు గురు వేలం పాటదారులు మనిషికి ఒక్కంటికి లక్ష రూపాయలు డిపాజిట్ చేసి వేలంపాటలో పాల్గొన్నారు.కాగా గ్రామానికి చెందిన కనకటి నగేష్ అత్యధికంగా10.55 లక్షలకు వేలంపాటను పాడి భూమి కౌలు ను దక్కించుకున్నట్లు ఎండోమెంట్ అధికారి కుశలయ్య తెలిపారు.ఈ వేలం పాట జరుగుతున్న సమయంలో గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తుంగతుర్తి సీఐ శీను ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ గోరుగంటి రామచంద్రరావు,మాజీ సర్పంచ్ మెంచు చక్రయ్య, నాయకులు దరిపెల్లి వీరన్న, కనకటి వెంకన్న (పల్ల),వేలంపాటదారులు,గ్రామ పెద్దలు, స్థానిక ఎస్సై జూకురు సైదులు,మద్దిరాల ఎస్సై లు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## లంబాడి హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో

# ఎమ్మెల్సీ మల్లన్నకి ఘన సన్మానం



తుర్కపల్లి, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా లంబాడి హక్కుల పోరాట సమితి కమిటీ ఆధ్వర్యంలో బుధవారం నాడు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సాధించిన తీన్మార్ మల్లన్నకి ఘనంగా సన్మానించి సేవాలాల్ మహారాజ్ యొక్క ఫోటోలు బహుకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు ఒక సాధారణ నిరేపేద కుటుంబం నుంచి వచ్చి ఒక బీసీ నేతగా అంచలంచెలుగా క్యూ న్యూస్ అనే ఒక యూట్యూబ్ ఛానల్ ద్వారా తెలంగాణ రాష్ట్రంలో అన్యాయాన్ని పాలకుల అరాచకాలని ఎదిరిస్తూ తెలంగాణ రాష్ట్రంలో నిజాన్ని నిర్భయంగా ప్రజలకు కళ్ళకు కట్టినట్లుగా తెలియజేస్తూ అన్యాయాన్ని అక్రమాలను ఎదిరిస్తూ ప్రశ్నించే గొంతుకగా పేరుగాంచి ఈ రోజు కాంగ్రెస్ పార్టీ తరుపున పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఘన విజయం సాధించడం జరిగింది. వారికి లంబాడకుల పోరాట సమితి తరుపున ఘన సన్మానం చేయడం జరిగింది. భవిష్యత్తులో నిరుద్యోగుల సమస్యలపై సబ్బండ వర్గ ప్రజల యొక్క ఆత్మగౌరవాన్ని హక్కులను కాపాడాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు భూక్య సంతోష్ నాయక్, మహిళా రాష్ట్ర అధ్యక్షులు భూక్యా సుశీల భాయ్, రాష్ట్ర నాయకులు శ్రీహరి నాయక్, రాజు నాయక్, జిల్లా నాయకులు రమేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులు

## డీసీసీబీ మాజీ చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు



కోదాడ, మేజర్ న్యూస్ : ఏపీలో సీఎంగా నాల్గవ సారి చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేసిన శుభ సందర్భంగా గుడిబండ గ్రామంలోని ఎన్టీఆర్ విగ్రహానికి డీసీసీబీ మాజీ చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ పార్టీలు, ప్రాంతాలు వేరైనా తెలుగు ప్రజల సంక్షేమానికి ఎన్టీఆర్ కృషి మరువలేనిదన్నారు. ఆయన స్థాపించిన టీడీపీ ద్వారా బీసీలకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం కల్పించడం జరిగిందన్నారు. హైదరాబాద్ నగర అభివృద్ధిలో చంద్రబాబు పాత్ర కీలకమైనదన్నారు. నాయకులు సాతులూరి గురవయ్య, కోదాడ పీఏసీఎస్ చైర్మన్ ఓరుగంటి శ్రీనివాస్ రెడ్డి, ఎస్.భిక్షం, ఓరుగంటి రామకృష్ణ, లక్ష్మారెడ్డి, గీత, రామక-ష్ణ లింగయ్య, శ్రీను, వెంకటేశ్వర్లు, సైదులు, పాషా పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సమక్షంలో దేవేందర్ జన్మదిన వేడుకలు



శాలిగౌరారం మేజర్ న్యూస్: శాలిగౌరారం మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకులు పుల్లూరి దేవేందర్ జన్మదిన వేడుకలు తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నివాసంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మంగదుడ్ల శ్రీనివాస్, భూపతి వెంకన్న, పడాల రమేష్, దేవరకొండ జయరాజు, లింగాల శేఖర్, బొడ్డు శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్‌రూం ఇండ్ల పట్టాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే బాలు నాయక్

## సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం



దేవరకొండ, మేజర్‌న్యూస్ : దేవరకొండ పట్టణంలోని ఎమ్మెల్యే నివాసం వద్ద ఏర్పాటు చేసిన కొండ భీమనపల్లి గ్రామానికి చెందిన డబుల్ బెడ్‌రూం ఇండ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని అర్హులైన 57 మంది లబ్ధిదారులకు పట్టాల పంపిణీ చేసిన ఎమ్మెల్యే బాలు నాయక్ అనంతరం డబుల్ బెడ్ రూం హౌసింగ్ కాలనీకి సందర్శించి వచ్చే నెల 12 వరకు మధ్యంతరంగా ఆగిపోయిన పనులను పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. పేదల సొంత ఇంటి కళను నెరవేర్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వ పథకాలను అర్హులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, ఎంపీపీ జాని యాదవ్, జెడ్పిటిసి అరుణ సురేష్ గౌడ్, ఆర్‌డిఓ శ్రీరాములు, తహసిల్దార్ సంతోష్ కిరణ్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ, పట్టణ పార్టీ అధ్యక్షులు యూనిస్, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# సర్కారు బడులకు పుస్తకాలు, దుస్తులు పంపిణి

## వసతులను సద్వినియోగం చేసుకోవాలి

## ఎమ్.పి.పి మాదవరం సునిత జనార్ధన్ రావు

డిండి,మేజర్‌న్యూస్; విద్యార్థుల వినియోగార్ధం తెలంగాణ ప్రభుత్వం పాఠశాల విద్యార్థులకు అందించిన పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలు, దుస్తులను బుధవారం మండల కేంద్రంలోని మండల విద్యా వణరుల కేంద్రం వద్ద ఎమ్‌పిపి మాదవరం సేనిత జనార్ధన్ రావు, చేతుల మీదుగా మండల విద్యాదికారి సామ్యనాయక్ పంపిణి కార్యక్రమం చేపట్ట్యారు. ఈ సందర్బంగా ముఖ్య అతిదిగా హీజరైన ఎమ్‌పిపి సునిత జనార్ధన్ రావు పంఘజణి అనంతరం మాట్లాడుతు , విద్యార్ధినీ విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న వసతులను, వనరులను ప్రతి విద్యార్ధినీ విద్యార్థులు సక్రమంగా పద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నేడు ప్రతి పాఠశాలలో ఆంగ్ల మాధ్యమం ఉన్నందున , విద్యార్థుల తల్లిదండ్రులు , విద్యార్థులు ప్రవేటు పాఠశాలలపై మొగ్గు చూపకుండ ప్రభుత్వ పాఠశాలలో ప్రవేశం తీసుకోవాలని , ప్రభుత్వం ప్రతి విద్యార్థికి అందిస్తున్న అన్ని వసతులనువినియోగించుకోవాలని సూచించారు. అరకొర వసతులతో , అర్హతలేని ఉపాద్యాయులతో నడిచే కొన్ని ప్రవేటు పాఠశాలల కంటే ప్రభుత్వ పాటశాలలు మేర్గని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్‌పిడిఓ డానియల్, ఎపిఎమ్ పురుశోత్తమ్, స్తానిక ఎమ్‌పిటిసీలు, రాదికా కృష్ణ, బి. వెంకటయ్య, వివిద పాఠశాలల ప్రదానోపాద్యాయులు, ఎమ్ఆర్‌సి సిబ్బంది సరిత తదితరులు పాల్గోన్నారు.



# ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యం

## జిల్లా కలెక్టర్ వెంకట్రావ్



మునగాల, మేజర్‌న్యూస్ : ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యం అని జిల్లా కలెక్టర్ వెంకట్రావ్ అన్నారు.బుధవారం మునగాల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రభుత్వం విద్యార్థులకు అందించే ఉచిత పాఠ్య పుస్తకాలు, దుస్తులు పంపిణీ చేసి మాట్లాడారు.ప్రభుత్వ పాఠశాలల్లొ శిక్షణ పొందిన ఉపాధ్యాయులు ఉన్నారని ఇంగ్లీష్ మీడియం లో 1వ తరగతి నుండి 10వ తరగతి వరకు ఉచిత విద్యను ప్రభుత్వం అందిస్తుందన్నారు. తల్లి దండ్రులు ప్రభుత్వం పాఠశాల ల్లొ కల్పించే సదుపాయాలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈకార్యక్రమం లోఆర్డీఓ సూర్య నారాయణ,ఎంపీపీ ఎలక బిందు,తహసిల్దార్ ఆంజనేయులు,ఎంఈఓ సలీం షరీఫ్,హెచ్ఎమ్ రాజు,ఎంపీటీసీలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మైనార్టి నూతన కమిటి ఎన్నిక

## అధ్యక్షులుగా షేక్ ఉమ్మర్



డిండి, మేజర్‌న్యూస్ ; డిండి మండల కేంద్రంలో ముస్లీమ్ మైనార్టి వారు బుదవారం ఆ సంఘం గౌరవాద్యక్షులు మహ్మద్ రషీద్ సమక్షమంలో శాదిఖానలో నూతన కమిటిని ఎకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు షేక్ ఉమ్మర్ మాట్లాడుతు సంఘం తనపై నమ్మకంతో గురుతర బాద్యతలు అప్పగించిందని దానికి తగిన న్యాయం చేస్తానని , అందరికి అందుబాటులో వుంటు, సంఘం అభివృద్ధికి తన శ్యా శక్తుల కృషి చేస్తానని, సంఘం పెద్దల సలహాలు సూచనలు పాటిస్తు, సంఘం సభ్యుల సహాయ సహాకారాలు తీసుకుంటు కృషి చేస్తానని అన్నారు. నాపై నమ్మకం వుంచి అధ్యక్షులుగా ఎన్నికచేసినందకు ప్రతి ఒక్కరికి దన్యవాదాలు తెలిపారు. నూతన కమిటి గౌరావాద్యక్షులుగా మహ్మద్ రషీద్, అధ్యక్షులుగా షేక్ ఉమ్మర్, ఉపాధ్యోఉలుగా షేక్ చాంద్‌పాషా, ప్రదాన కార్యదర్శిగా మహ్మద్ ఖయ్యూమ్ ,సహాయ కార్యదర్శిగా మహ్మద్ నజీర్, కోశాదికారిగా షేక్ ఇస్మాయిల్, ముఖ్య సలహాదారులగా హపీజ్, షబ్బీర్, అబ్దుల్ ఖాదర్, మైనోద్దిన్, అన్వర్‌లు ఎన్నికైనారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు షేక్ పీర్‌మహ్మద్, అబ్దుల్ కలీమ్,సలీమ్, బాసీద్ , గౌస్, అబ్దుల్లా , షౌకత్, సిరాజ్, నసీర్, అన్వర్, సద్దామ్, బాబ, జాకీర్, తదితరులు పాల్గోన్నారు.

# కందుకూర్‌లో బొడ్రాయి పండుగ తృతీయ వార్శికోత్సవం



డిండి,మేజర్‌న్యూస్ ; మండల పరదిలోని కందుకూర్ గ్రామంలో నేడు బొడ్రాయి పండుగ తృతీయ వార్సికోత్సవం నేడు నిర్వహించనున్నట్లు ఆ గ్రామవాసి మండల కాంగ్రేస్ నాయకులు నల్లేవెల్లి ధమోదర్ రెడ్డి బుదవారవం పత్రికా విలేకర్లతో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు, నేడు అనగా గురువారం నిర్వహించే ఉత్సవాలకు దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ హాజరు కానున్నట్లు, పార్టి శ్రేణులు పాల్గొన్నాలని కోరారు. గ్రామ ప్రజలు భక్తి శ్రద్దలతో ఉత్సవాలను జరుపుకోవాలని గ్రామస్తులందరికి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.